తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

ఆదివారం
29 మార్చి 2026

Follow :


## శ్రీ గురులోక్ మాసంధ్ ప్రభు బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 28(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కొత్త పల్లి మండలంలోని తిమ్మా రెడ్డి పల్లి లో వచ్చే నెల ఏప్రిల్ 1 నుంచి 4 వరకు జరిగే శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) జాతర బ్రహ్మోత్సవాలకు అధికారు లు పగడ్బందీగా అన్ని ఏర్పా ట్లు పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో గల బావోజీ ఆలయ అవరణలో సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణింద్ర రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు కలెక్టర్, కడ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ ఆలయంలో (బావోజీ )గురు లోక్ మాసంద్ ప్రభు కు ప్రత్యేక పూజలు చేశారు. పక్కనే ఉన్న కాళి మాత ఆలయంలోనూ పూజలు నిర్వహించారు. జాతర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ కు ఆర్డీవో రామచందర్ నాయక్ ప్రత్యేక అధికారిగా పర్యవేక్షణ చేస్తారని ఆయన తెలిపారు. దేవాదాయ శాఖ పరంగా ఏం ఏర్పాట్లు చేశారని కలెక్టర్ ప్రశ్నించగా రథానికి కలర్స్ వేయిస్తున్నామని, మిగతా జాతర ఏర్పాట్లు చేస్తున్నామని, జాతర కోసం తమ శాఖ నుంచి మొత్తం 12 మంది ఉద్యోగులు సిబ్బందిని డిప్యూట్ చేసినట్లు, గతేడాది మాదిరిగానే ఈ సారి ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మదనేశ్వర్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు. మిషన్ భగీరథ పరంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కల్పించామని, అలాగే భక్తుల కోసం 75 మరుగు దొడ్లు, స్నానపు గదులను ఏర్పాటు చేసినట్లు మిషన్ భగీరథ ఈఈ రంగారావు తెలిపారు. శానిటేషన్ పరంగా దాదాపు 480 మందితో 12 క్లస్టర్ గా తాగునీటి, పారిశుద్ధ్య పనులు చేస్తారని, మూడు సిప్టులలో వంద మంది చొప్పున 17 ట్రాలీలతో కార్మికుల సేవలు అందుబాటులో ఉంటాయని డీపీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. జాతర నాలుగు రోజులు తిమ్మారెడ్డి పల్లి లో సెల్ ఫోన్ లకు సిగ్నల్స్ ఉండవని, తమకు పోలీసు శాఖ నుంచి వాకీ టాకీ లు ఇస్తారని తెలపగా, స్పందించిన కలెక్టర్ ప్రతీక్ జైన్ జియో, ఎయిర్ టెయిల్ ఏజెన్సీ వాళ్ళతో మాట్లాడి జాతర జాతరలో నెట్ వర్క్ ఎక్కువ ఉండేలా చూడాలని ఆర్డీవో రామచందర్ నాయక్ కు సూచించారు. ఒక డాక్టర్, సూపర్ వైజర్ , ఏ ఎన్ ఎం, ఆశాలతో మూడు సిప్టులలో క గతేడాది ఒక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ఈసారి రెండు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని, అలాగే రెండు మొబైల్ యూనిట్స్ వైద్య సేవలు అందిస్తారని వైద్య శాఖ ప్రోగ్రామ్ అధికారి కలెక్టర్ కు తెలుపగా, వీలైనంత ఎక్కువ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. అయితే మందులను నిల్వ చేసేందుకు తమకు ఆలయ ప్రాంగణంలో ఒక గదిని కేటాయించాలని ప్రోగ్రామ్ అధికారి కోరగా వారికి ఒక గదిని కేటాయించాలని కలెక్టర్ దేవాదాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఆలాగే పాము కాటు మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. జాతరలో ముఖ్యంగా పార్కింగ్ ఏర్పాట్లు చాలా అవసరం అని, జాతరలో పిక్ పాకెటింగ్ జరగకుండా పోలీసులు నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఇక విద్యుత్ శాఖ పరంగా 50 లక్షలతో ప్రత్యేకంగా జాతర కోసం ఫీడర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ శాఖ ఎస్.ఈ నవీన్ కుమార్ తెలిపారు. జాతరకు వచ్చే భక్తుల కోసం కోస్గి, నారాయణ పేట ఆర్టీసీ డిపో ల నుంచి 8 బస్సులను నడిపిస్తామని, జాతరలో తమకు రెండు చోట్ల పార్కింగ్ స్థలాలను కేటాయించినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య తెలిపారు. బస్ పార్కింగ్ ప్రాంతాల్లోనూ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డీ ఎం కోరగా మొబైల్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేస్తామని డిపివో సుధాకర్ రెడ్డి తెలిపారు. అగ్నిమాపక శాఖ పరంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఫైర్ అధికారి చెప్పారు. జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు సీఐ సైదులు తెలిపారు. తిమ్మారెడ్డి పల్లి సర్పంచి జ్ఞానేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జాతర ముగిసిన తర్వాత ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతమంతా వ్యర్థాలతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందని, జాతర ముగిసిన తర్వాత కూడా అంతా శుభ్రం చేయించాలని కోరగా డిపివో సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, పీ.ఆర్. ఈ.ఈ అశోక్, తహాసిల్దార్ జయరాములు, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాలెం ఇండస్ట్రియల్ పార్క్‌ను సందర్శించిన ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు



**నాగర్‌కర్నూల్ (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు బిజినపల్లి మండలంలోని పాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ కర్మాగారాన్ని సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ మరియు కళాశాల ఈకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్షేత్ర పర్యటన నిర్వహించగా, పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి అధికారి దివ్య హాజరై విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై మార్గదర్శనం చేశారు. ఫీల్డ్ విజిట్‌లో భాగంగా ఫిలిక్స్ ఎకో గ్రీన్ ఎనర్జీ సంస్థకు చెందిన పారిశ్రామికవేత్త వేణు తుమ్మల ప్లాస్టిక్ రీసైక్లింగ్ అవసరం, రీసైక్లింగ్ ప్రక్రియ, దాని ప్రయోజనాల గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. వ్యర్థ ప్లాస్టిక్‌ను ఎలా శుద్ధి చేసి తిరిగి ఉపయోగపడే పదార్థాలుగా మారుస్తారో ప్రదర్శనతో సహా తెలియజేశారు. ప్రిన్సిపాల్ మదన్ మోహన్ మాట్లాడుతూ, సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్లాస్టిక్ సమస్యకు పరిష్కారం చూపే దిశగా విద్యార్థుల్లో బాధ్యతాభావం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు.

దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా స్థాపించబడిన ప్లాస్టిక్ రీసైక్లింగ్ కేంద్రం పాలెంలో ఉండటం ఈ ప్రాంతానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కేంద్రంలో వ్యర్థ ప్లాస్టిక్‌ను పూర్తిగా రీసైక్లింగ్ చేసి ఆయిల్, గ్యాస్, కార్బన్ వంటి ఉత్పత్తులుగా మారుస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ సుమారు 5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా జీరో ప్లాస్టిక్ వ్యర్థ లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ యూనిట్ పనిచేస్తోందని అభినందించారు.



## విద్యనే మన ఆస్తి కావాలి

### జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అదనపు తరగతుల గదుల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎంపీ డీకే అరుణమ్మ




**అమరచింత (జనంసాక్షి) :** మండలంలోని మున్సిపాలిటీలో శనివారం ఎసేన్సియా అడ్వాన్స్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 56 లక్షల రూపాయలను సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద అభయ ఫౌండేషన్ ద్వారా బాలికలు సంఖ్యకు సరిపడా తరగతి గదులు లేక విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్నారని ఎసెన్సీయా అడ్వాన్స్ సైన్సెస్ సంస్థ తరగతి గదుల నిర్మాణానికి శనివారము అభయ పౌండేషన్ వాసుదేవరావు. బాలచందర్. ఆర్కిటెక్చర్ .రమాకాంత్. మాజీ.అడ్వకేట్.జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి..ఎంపీ.డీకే అరుణమ్మ. అమరచింత లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో సి ఎస్ ఆర్ నిధులతో అదనపు తరగతి గదిలో నిర్మాణానికి భూమి పూజ చేసినారు. ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థానంలో ఉండాలి విద్యనే మన ఆస్తి కావాలి సొంత కాళ్లపై నిలబడ్డ తర్వాతనే పెళ్లి ఆలోచన చేయాలి. ఇతరులపై ఆధారపడకుండా జీవించే శక్తి కేవలం చదువుతూనే సాధ్యమవు తుంది కేవలం ప్రభుత్వ ఉద్యోగం మాత్రమే కాదు మన లక్ష్యంగా పెట్టుకొని చదవాలి మరింత ఉన్నత స్థాయిలో ఉండేలా సొంత వ్యాపారం ప్రవేటు ఉద్యోగాలతో కూడా ఉన్నత స్థానంలో వెళ్ళవచ్చు విద్యార్థినీలు సెల్ ఫోన్ లకు అడ్డకట్ట కావొద్దు కేవలం సమాచారం జ్ఞానం కోసం మాత్రమే విద్యార్థులు ఫోన్లో పరిమితంగా ఉపయోగించాలి విద్యార్థినిలు పట్టుదలతో చదువుకొని మీ మీ లక్ష్యాన్ని సాధించాలని ఆమె తెలిపారు అమరచింత మున్సిపాలిటీ మండల కేంద్రంలో అయిన జూనియర్ కళాశాల లేదు నా అని దృష్టికి తీసుకువచ్చారు. కాబట్టి నా వంతు ప్రయత్నం నేను చేస్తాను రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే ఉండాలి. తర్వాత అభివృద్ధి కోసం దృష్టి పెట్టాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఈ ప్రాంతానికి మరింత ఉపయోగించుకుందాం జి. రామ్ జి పథకం ద్వారా మౌనిక సదుపాయాల కల్పన చేసుకునే అవకాశం ఎంతైనా ఉంది. ఈ పథకం ద్వారా పంచాయతీ భవనాలు స్కూల్ అదనపు గదులు, టాయిలెట్స్ ఆసుపత్రి, భవనాలు రోడ్లు అభివృద్ధి చేసుకోవచ్చు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద గత సంవత్సరంలో చేసిన పనులు బిల్లులు ఈ మార్చి 31 ఆన్లైన్లో రికార్డు చేయాల్సి ఉంటుంది లేదంటే ఆన్లైన్ సైట్ క్లోజ్ అవుతుంది కాబట్టి మరో పది రోజులపాటు ఆ బిల్లు రికార్డు చేసుకునే వెసులుబాటు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఎంపీ అందరము కోరడం జరిగింది. వెంటనే ఏప్రిల్ 10 వరకు ఆన్లైన్లో బిల్స్ రికార్డ్స్ చేసేందుకు గడువు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది . అని ఎంపీ తెలిపారు ఈ ప్రాంతంలో ఎస్బిఐ బ్యాంకు లేదని నా దృష్టికి తీసుకువచ్చినందువలన జోనల్ మేజర్ తో చర్చించి ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. స్కూల్ బిల్డింగ్ పూర్తయ్యాక స్కూల్ కనీస అవసరాలు ఇంకా ఏమైనా మిగిలిపోయి ఉంటే అవి దృష్టి పెడతాం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చాలా బాగా చదువుకునే విధంగా కృషి చేస్తాం. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ మెరువ రాజు బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు క్యామ భాస్కర్ బిజెపి పట్టణ అధ్యక్షులు లావణ్య మరాఠీ అశోక్ కుమార్ దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి అనిల్ ఆత్మకూర్ జిందే శీను అశ్విని కుమార్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బెజ్జంకి మండల

## కేంద్రంలోని ఆశా వర్కర్ల అరెస్టు



**బెజ్జంకి,మార్చి 28, (జనంసాక్షి):** ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం శనివారం హైదరాబాద్ ఇందిరా పార్క్ నుండి ర్యాలీ గా చలో అసెంబ్లీ శాంతియుత నిరసన తెలిపేందుకు వెళ్లాలనుకున్న ఆశ వర్కర్లను పోలీసులు ముద్దస్తుగా అరెస్టు చేశారు.ఆశా వర్కర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన నెలకు రూ.18,000 ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలని,సేవలో ఉన్న ఆశా కార్యకర్తలు మరణించిన పక్షంలో కుటుంబానికి రూ.50,000 అంత్యక్రియల ఖర్చు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.గడిచినా రెండు నెలలుగా పరితోషకాలు కూడా చెల్లించకపోవడంతో మా ఇల్లు ఏలా గడవాలని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సేవలకు తగిన గుర్తింపు లేకపోవడం బాధాకరమని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ,తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆశా కార్యకర్తలు తమ డిమాండ్లు నెరవేర్చే వరకు శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

### కోహెడలో జెఎస్ఆర్

## అన్న కూలింగ్ చలి వేంద్రం ప్రారంభం




**కోహెడ (జనంసాక్షి):-** మండల కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కూలింగ్ త్రాగునీటి కేంద్రాన్ని శనివారం రోజున స్థానిక గ్రామ ఉపసర్పంచ్ కందాల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కూలింగ్ చలి వేంద్రమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కందాల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలమును దృష్ట్యా వరసగా నాలుగవ సంవత్సరం కోహెడలో కూలింగ్ ఫ్రిజ్ లతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. ప్రజలకు బాటసారులకు ప్రయాణికులకు ఈ చలివేంద్ర కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు .ప్రజలు ఈ ఉచిత స్వచ్ఛమైన త్రాగునీటి కేంద్రాలను ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసిన జెఎస్ ఆర్ అన్న కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ సభ్యులు బండ జగన్ యాదవ్,నగునూరి కిరణ్,బండ స్వప్న -సుమన్ యాదవ్, పొన్నాల శ్రావణి -అశోక్,పోతిరెడ్డి కల్పన-సదానందం, కట్ట ప్రవీణ్,ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మంద మల్లేశం, సామాజిక వేత్త వేల్పుల శంకర్, బీజేపీ నాయకులు మ్యాకల రజనికాంత్ రెడ్డి, ఆటో యూనియన్ సభ్యులు తోట చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## బాచేపల్లి గ్రామంలో తై బజార్ వేలంపాట

**నిజాంపేట్ (జనంసాక్షి)**



నిజాంపేట మండలంలోని బాచేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం రోజున ప్రతి ఆదివారం బజార్ జరగ డంతో వేలంపాట వేయడంతో గ్రామ ప్రజలు అందరూ పాల్గొని వారు వారు ఒకరికి ఒకరు పెరగడంతో ఫకీర్ సలీం మూడు లక్షల ఐదు వేలు పెరిగి కైవాసం చేసుకున్నాడు సంవత్సరం వరకు ఈ నగదు రూపాలు గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయడం జరిగింది గ్రామపంచాయతీకి అభివృద్ధి కొరకు ఏ డబ్బులు జమ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి అంజయ్య, ఉప సర్పంచ్ పెంటయ్య, పంచాయతీ సెక్రటరీ రమేష్, వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులలో నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ (జనంసాక్షి):** నారాయణఖేడ్ నుండి సిర్గాపూర్ సిర్గాపూర్ నుండి మాసన్ పల్లి వరకు రోడ్డు పనుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం సిర్గాపూర్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో మంజూరు చేయించిన రోడ్డును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పాలకులు దాని నిర్మించక పోగా పనులు ప్రారంభమై కొన్నిచోట్ల రోడ్డు తవ్వి నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని. అలాగే రోడ్డు ప్రమాదాలకు గురి గుడి అవుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయిన ఈ రోడ్డును నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని లేని పక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాధవరావు పటేల్, మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు పాటిల్, సర్పంచ్ తుకారం, ఉప సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచులు భూమ్ రెడ్డి,సంజీవరెడ్డి, రవీందర్, బాలయ్య, బాలాజీ రావు,మాజీ ఎంపీటీసీలు శాంతా బాయి, హనుమకొండ రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు, యువత అధ్యక్షులు నర్సాగౌడ్, నాయకులు హనుమంత్ రెడ్డి,వసీం, జబ్బర్, మహేందర్ గౌడ్, ప్రసాద్, ప్రభు గౌడ్, సాయిలు, సాయిరాం, శ్రీనివాస్ రెడ్డి, ధర్మానాయక్,మహేందర్ గౌడ్, నారియా నాయక్, తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

- "గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య"
- అంత్యక్రియల నిమిత్తం "మంత్రి దామోదర్ 20 వేలు అందజేత"



**రాయికోడు,మార్చి 28, (జనంసాక్షి):** మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బేగరీ అనిల్ కుమార్ ఈనెల 27న సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తక్షణ సాయం కింద అంత్యక్రియల నిమిత్తం 20వేల రూపాయలు అందజేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి ఆంజయ్య ను ఆదేశించారు.మంత్రి ఆదేశాలతో జిల్లా చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్,పలువురు స్థానిక నాయకులతో కలిసి అంత్య క్రియలలో పాల్గొన్నారు. వారు మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం కింద మంత్రి దామోదర్ అందించిన 20వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ సీనియర్ నాయకులు బేగరీ అనిల్ కుమార్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిం దన్నారు. మృతుని కుటుంబానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈనెల 31న లేదా, వచ్చే నెల మొదటి వారంలో మృతుని కుటుం బాన్ని మంత్రి దామోదర్ పరామర్శించనున్నట్లు చెప్పారు. ఈ అంత్యక్రియలలో మాజీ ఎంపీటీసీలు యుపండరి,సంజీవరెడ్డి,నల్లోల ఆగమయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు ఎం శ్రీనివాస్, నివర్తి, పాల్గొన్నారు.

## తూప్రాన్ గీతా స్కూల్ యాజమాన్యానికి విద్యా పురస్కారం

**తూప్రాన్ (జనంసాక్షి):** విద్యా రంగంలో విశిష్ట సేవలశీదిస్తున్న తూప్రాన్ గీతా స్కూల్ యాజమాన్యానికి హెచ్. ఎం.టీవీ , హన్స్ ఇండియా వారి "విద్యా పురస్కారం" లభించింది. గత మూడు దశాబ్దాలుగా నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం, విలువలతో కూడిన విద్య, వ్యక్తిగత వికాసం, క్రమశిక్షణ మరియు సృజనాత్మకత లాంటి అంశాల్లో వేలాది విద్యార్థులను తీర్చిదిద్దినందులకు ఈ అవార్డు లభించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పి. రామాంజనేయులు తెలిపారు. ఈ రోజు హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని ఆర్. టీ.సి కళా భవన్లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో రాష్ట్ర రవాణా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా పాఠశాల కరెస్పాండెశీట్ రామాంజనేయులు గారితో పాటు చైర్ పర్సన్ పి. ఉష, డైరెక్టర్ భరత్ లు ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్లు బి. రాఘవేందర్ గౌడ్, కే. నారాయణ గుప్త, మౌనిక, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.





## ఖిల్లాలో పది పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్ బి. సుగుణ

**ఖిల్లా ఘనపురం,(జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర , బాలికల,ప్రాథమిక ఉన్నత పాఠశాల జరుగుతున్న పదోవ తరగతి రెండు పరీక్ష కేంద్రాలను శనివారం స్థానిక మండల తాసిల్దార్ బి. సుగుణ పరిశీలించారు పరీక్ష కేంద్రాలలో ప్రతి గదినీ పరిశీలించారు, విద్యార్థులు ఎలాంటి కాపీలకు తావివ్వకుండా పరీక్షలు వ్రాసేటట్లు చూడాలని ఇన్విజిలేటర్‌లకు సూచించారు వెంట మండల విద్యాధికారి జయశంకర్ ఉన్నారు.



# "ఎర్రివే అలివ్"లో కార్యక్రమంలో బాగంగా ఉచిత కంటి పరీక్షలు జిల్లా ఎస్పీ

**మెదక్ (జనంసాక్షి):** డ్రైవర్ల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం: ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మెదక్: రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "ఎర్రివే అలివ్ " కార్యక్రమాన్ని మెదక్ టౌన్‌లోని వెంకటేశ్వర గార్డెన్లో నిర్వహించారు. రహదారి వినియోగదారుల్లో ట్రాఫిక్ భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటో, బస్సు, లారీ డ్రైవర్లతో పాటు పోలీస్ సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. డ్రైవర్లలో చూపు సమస్యలను ముందుగానే గుర్తించి ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్పీ వివరించారు. అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం డ్రైవర్ల నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్లే జరుగుతున్నాయని తెలిపారు.




ముఖ్యంగా రాత్రి వేళల్లో చూపు సమస్యల కారణంగా ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి డ్రైవర్ నిరంతరం కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు. ద్విచక్ర వాహనదారులు, పిలియన్ రైడర్లు తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణిత హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రమాదాలు విధి కాదని, మన నిర్లక్ష్య ఫలితమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో బాధితులను ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ట్రాఫిక్ డీఎస్పీ రంగానాథ్, మహేష్, కృష్ణమూర్తి, ఆర్ఐ రామకృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు జోగయ్య ఆర్థిక సాయం



**వెల్దండ మార్చి 28 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన వానరాశి చంద్రమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ .5 వేల రూపాయలు అందజేయడం జరిగింది. అదేవిధంగా కుటుంబం అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ఎప్పుడూ అండగా మేము ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాజీ ఎంపిటిసి చలిచీమల నిరంజన్, వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్,4 వ వార్డు సభ్యులు జంగిలి ఆనంద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము నాగేష్, మట్ట శ్రీను, మావిళ్ళ గణేష్,గొడుగు శివ,కోట్ల శేఖర్, బిట్టి సైదులు, ఆల్కె శివ,సిద్దు, వానరాశి రాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు అందజేత



**సదాశివపేట (జనంసాక్షి):** సదాశివపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కెనరా బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో సుమారు 20లక్షలు విలువ చేసే వైద్య పరికరాలను శనివారం అందజేశారు. పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు దాదాపు రూ.19.65లక్షల రూపాయలతో అత్యాధునిక వైద్య పరికరాలు డిజిటల్ ఎక్స్రే యంత్రం, ఎలక్ట్రిక్ ఓటి టేబుల్ తో పాటు డోమ్ లైట్, సెల్ కౌంటర్ మిషన్, బయో కెమిస్ట్రీ అనలైజర్, ఆటో క్లేవ్ మిషన్ వంటి పరికరాలను సమకూర్చినట్లు బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ మాట్లాడుతూ ఈ పరికరాల ఏర్పాటు ద్వారా ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్షలు ,వేగవంతమైన శస్త్ర చికిత్సల సదుపాయాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మౌలిక వసతుల ఏర్పాటుకు సహకరించిన క్యాన్ ఫిన్ హోమ్ లోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ( కెనరా బ్యాంక్) యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జోనల్ హెడ్ లక్ష్మణ్, బ్రాంచ్ మేనేజర్ అనిల్, మార్కెటింగ్ హెడ్ రత్నాకర్, వైద్యులు సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతిం చవద్దు : కలెక్టర్ ప్రతీక్ జైన్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో కి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. నారాయణ పేట మండలంలోని కోట కొండ జెడ్పీ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో పరీక్షా సరళిని పరిశీలించారు. కేంద్రాల్లో కొంత మంది విద్యా ర్థులు వాచ్ లు ధరించి వస్తున్నార ని తెలిసిందని, పరీక్షా కేంద్రా లలోకి వాచ్ లు, ఇతర ఏ ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకు వెళ్ళేందుకు అను మతి లేదని, సీ.ఎస్. డీ.వో లు, ఇన్విజిలేటర్ల కు సైతం కేంద్రాల్లో సెల్ ఫోన్లు తీసుకు వచ్చేందుకు అనుమతి లేద ని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు కూడా పరీక్షా కేంద్రం బయటే బందోబస్తు నిర్వహించాల న్నారు.అనంతరం శనివారం నాటి పరీక్ష కు ఎంత మంది విద్యా ర్థులు హాజరయ్యారని ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వో బాలాజీ, సీ.ఎస్.డీ.వో పాల్గొన్నారు.

# సీసీ కెమరాలు నిఘా నేత్రలు



**మెదక్ (జనంసాక్షి):** సీసీ కెమారలు నిఘా నేత్రలు అని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు. ప్రతీ కార్యాలయలలో ప్రతీ ఇంట్లో ప్రతీ వార్డులలో ప్రతీ గ్రామాలలో సీసీ కెమరాలు ఉండలని సూచించారు. శనివారం రోజున మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణ సీఐ మహేష్ ఆధ్వర్యంలో 25 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మహేష్ ను ఆయన అభినందించారు. సీసీ కెమెరాల ఏర్పాటు తో నేరాలు జరిగినప్పుడు త్వరితగతిన కేసులను పరిష్కరించేందుకు ఉపయోగపడ తాయని అన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, పట్టణం లోని అన్ని కాలనీ ల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కు ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ సీఐ మహేష్, కౌన్సిలర్ రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు భూపతి రాజ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడిశెట్టి శంకర్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధి నా లక్ష్యం

**కేస్లీ తండ గ్రామ సర్పంచ్ : శ్రీనివాస్**

**వెల్దండ ( జనంసాక్షి) :** వెల్దండ మండలం లోని కేస్లీ తండా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ సి సి రోడ్డు ప్రారంభించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా కేశ్లి తండా గ్రామపంచాయతీ పరిధిలోని మూడు మిద్దెల తండా లో సీసి రోడ్డు పనులు ప్రారంభించారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామానికి సేవ చేయడమే నా లక్ష్యం అని శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉమారాజు,మాజీ సర్పంచ్ మాజీ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు శాంతి రాజు, బిచ్చాని ,భీమా, అమర్ సింగ్, మాత్రు, గోపాల్, మల్లేష్, శ్రీను, పంచాయతీ కార్యదర్శి విష్ణు పాల్గొన్నారు.



# రాములుకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో (జనంసాక్షి):** పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన, నగిరి రాములు,వనపర్తి మర్రికుంటకు చెందిన చీర్ల నెంబర్ మన్యం, ఆకస్మికంగా మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసలకు, వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రగాఢ,సానుభూతి తెలియజేశారు.మాజీ మంత్రి వెంట జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నరసింహ,బీచ్పల్లియాదవ్, జి రాములు, కుమార్ యాదవ్, మద్దిలేటి, వెంకటేష్, ఆంజనేయులు, ఎండ్ల రవి ,మోజీల రాములు, బుచ్చన్న, గట్టు నాయుడు, వెంకటేష్, చిర్ల శ్రీనివాసులు, కుమార్,భేదడి,చీర్లసుధాకర్,సూర్యనారాయణ గౌడ్, రవి, చిర్ల శాంతయ్య, గోపాల్,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్దే ధ్యేయం

**రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

**వెల్దండ మార్చి 28 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని 9 వ వార్డులో గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ శనివారం భూమి పూజ చేసి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి పరచడమే తమ ధ్యాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ఎర్ర శ్రీనివాస్,వార్డు సభ్యులు ముదికొండ కవిత రమేష్ , కార్యదర్శి గిరి గౌడ్, నాయకులు పాలాది రంగనాథం, పసునోజు పురుషోత్తం, గుద్దటి కిష్టల్,మసిగుండ్ల పిల్లి దేవేందర్ , వెంకటేష్ ,శిరుశనగండ్ల శేఖర్, మట్ట నగేష్ గౌడ్, మోర వేణు, తుంగ శ్రీను,మట్ట నాగార్జున, అన్నపు ప్రశాంత్ , ఎండి ఖలీల్, ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- రోడ్డు ప్రమాదాలను నివారించాలి
- మత్తు పదార్థాలపై నిఘా పెంచాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** రోడ్లపై పెండింగ్ పనులు పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ, మత్తు పదార్థాల నిర్మూలనపై సమావేశ నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహన దారుడు సకాలంలో క్షేమంగా ఇంటికి చేరాలన్నారు. రోడ్ల పై పెండింగ్‌లో ఉన్న సిసి కెమెరాలు సిగ్నల్స్ విద్యుత్ దీపాలు సైన్ బోర్డులు, గుంతలు పూడ్చి పెండింగ్ పనులు లేకుండా చూడాలన్నారు. విద్యాసంస్థల్లో, కళాశాలలో రోడ్డు భద్రత నియమాల గూర్చి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్నందున వాహన దారులు నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, రోడ్ల పై ఉన్న వివిధ సిగ్నల్, మార్కింగ్ గురించి తెలుసుకొని జాగ్రత్తగా ప్రయాణం చేయాలని సూచించారు. మత్తు పదార్థాలపై నిఘా పెంచాలన్నారు. మత్తుకు అలవాటు పడి యువకులు భవిష్యత్తు కోల్పోకుండా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు నివారించవచ్చని, విద్యాలయాల్లో,మెడికల్ షాపుల్లో, పరిశ్రమలలో నిరతరం మత్తు పదార్థాలపై నిఘా పెట్టామన్నారు. మత్తు తో జీవితాలు చిత్తు అయిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, డి ఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి



**నారాయణపేట మార్చి 28 (జనంసాక్షి):** ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో రోడ్లు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి అన్నారు. నారాయణ పేట జిల్లా మరికల్ మండలం కన్మనూర్ గ్రామంలో ఎంపీ డీకే అరణమ్మ కృషితో విబిజి రాంజీ నిధుల నుంచి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు అయ్యాయి.ఆనిధులతో శనివారం గ్రామ సర్పంచ్ అంకిత సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ రవి కుమార్ రెడ్డితో కలిసి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, నాయకులు రాజేష్ యాదవ్, పార్టీ కార్యకర్తలు, వార్డు సభ్యులతో కలిసి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని ఆశా భావం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో కన్మనూరు గ్రామ ప్రజలు పార్టీ కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రధాని మోదీ మన్‌కీ బాత్



**నారాయణపేట (జనంసాక్షి):** ప్రధాని నరేంద్రమోడీ ఈనెల 29 నఉదయం11గంటలకు మన్ కీ బాత్ నిర్వహిస్తారని నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ ఒక ప్రకట నలో తెలిపారు.మన్ కీ బాత్ కార్యక్రమం ప్రతి ఒక్కరు ప్రతి కుటుంబ సభ్యులు విని వీక్షించాలని అంటే కాకుండా సన్నిహితులు వీక్షించేలా ప్రోత్సహించాలని కోరారు.

## అక్రమంగా మొరం తరలి స్తున్న టిప్పర్ పట్టివేత

### రూరల్ ఇంచార్జ్ ఎస్సై గాయత్రి



**నారాయణపేట (జనంసాక్షి):** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి అక్రమంగా మొర్రం మట్టి తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ధన్వాడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన మహేంద ర్‌కు చెందిన టిప్పర్ వాహనం అక్రమంగా మొర్రం మట్టి తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో,నారాయణపేట రూరల్ ఇంచార్జ్ ఎస్సై గాయత్రి ఆధ్వర్యంలో పోలీసులు అప్పక్ పల్లి గ్రామ శివారులో వాహ నాలు తనిఖీలు నిర్వ హించారు.ఈ సందర్భంగా టిప్పర్‌ను అదుపులోకి తీసు కుని, పోలీస్ స్టేషన్‌కు తర లించారు. సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై గాయత్రి తెలిపారు. అక్రమ ంగా మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని ఆమె హెచ్చరించారు.

## అంతర్గత రోడ్లను సిసి రోడ్లుగా మార్చేందుకు కృషి

### - నర్సంపల్లి సర్పంచ్ శైలజ శ్రీశైలం



**ఊర్కొండ (జనంసాక్షి);** మండలంలోని నర్సంపల్లి గ్రామంలో అంతర్గత రహదాలను సిసి రోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ పులిమామిడి శైలజ శ్రీశైలం అన్నారు. శనివారం నర్సంపల్లి గ్రామంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని సర్పం చ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,వార్డు సభ్యులు చెదురుపల్లి విజయ్ కుమార్ పులిమామిడి లక్ష్మి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీ రెడ్డి వెంకటరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పైళ్ళ గో పాల్ నాయకులు తిరుపతి రెడ్డి ,శేఖర్ రెడ్డి ,వెంకటరెడ్డి రఘుమ రెడ్డి ముత్యాలు జంగయ్య లింగారెడ్డి గ్రామ పెద్దలు నాయకులు పంచాయతీ రాజ్ ఏఈ మహేందర్, పంచాయతీ కార్యదర్శి నస్రిన్ పాల్గొన్నారు.

## హనుమాన్ విజయోస్తావ శోభయాత్రకు

### భారీగా తరలి రావాలి



**సంగారెడ్డి, (జనంసాక్షి):** హనుమాన్ విజయోస్తావ శోభయాత్రకు భక్తులు భారీగా తరలి రావాలని శోభయాత్ర ప్రముఖ్ అడెల్లి రవీందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏప్రిల్ 2 న జరిగే హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ శోభయాత్రకు భక్తులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఏప్రిల్ 2 నా జరిగే శోభయాత్ర నిర్వాణ కోసం బీరంగూడ హనుమాన్ మందిరంలో సమా వేశం నిర్వహించారు. గత 19 సంవత్సరాలనుండి హనుమాన్ విజయోస్తావ శోభయాత్ర జరుగుతుందన్నారు. శోభయాత్ర సాయంత్రం 4 గంటల బీరంగూడ మార్కెట్ లో బహిరంగ సభ నిర్వహించిన అనంతరం మార్కెట్ నుండి శోభయాత్ర మొదలై బీరంగూడ తహసీల్దార్ కార్యాలయం నుండి రైస్ మిల్ మీదుగా వందన పూరి కాలనీ, బీరంగూడ గుట్ట కమాన్ తిరిగి భ్రమరాంబకు కాలనీ మీదుగా బీరంగూడ హనుమాన్ దేవాలయం వరకు కొనసాగుతుందన్నారు. కావున హిందూ బంధువులు వేలాదిగా హాజరై విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, సంఘ ప్రముఖులు మనోజ్, బీజేపీ జిల్లా కన్సిల్ సభ్యులు ఆగరెడ్డి, బీరంగూడ కమిటీ ఉపాధక్షులు నక్కల కిష్టయ్య ,ప్రధాన కార్యదర్శి వీరేశం, బీజేపీ నాయకులు రమేష్ ,శ్రవణ్ , ప్రవీణ్, సురేందర్, మహిళా మోర్చా నాయకులు తులసి, బంటు రమేష్ పాల్గొన్నారు.

## ఆహారం వికటించి 41మందికి అస్వస్థత



**నర్సాపూర్ (జనంసాక్షి):** వివాహం సందర్భంగా ముందు రోజున హల్ది వేడుకల్లో పాల్గొని వేడుకల్లో తిన్న ఆహారం వికటించి 41 మందికి అస్వస్థత గురైన ఘటన నర్సాపూర్ పట్టణంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో కంప్యూటర్ సెంటర్ నిర్వహించే మహమ్మద్ హవేజ్ వివాహం ఆదివారం రోజున జరగవలసి ఉంది ఈ క్రమంలో ముందు రోజున హల్దీ వేడుకల్లో పాటు గృహప్రవేశ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు అనంతరం 41 మంది వాంతులు విరోచనాలతో అస్వస్థత చెందారు బాధితులను వెంటనే స్థానిక ప్రభుత్వ దవఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో నలుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో దివ్యాంగుల ఆందోళన



**సిద్దిపేట, (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన 6000 పెన్షన్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేయలేదని విమర్శించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సమయంలో ఇతర విషయాలకు ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా సంబంధిత మంత్రులు స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తమ హక్కులను గౌరవించాలని డిమాండ్ చేస్తూ "చలో హైదరాబాద్ -- చలో అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ సహా పలువురు పాల్గొన్నారు.

## వీరభద్రుని హుండీ ఆదాయం 5, లక్షల 48 వేలు

### ఈవో శివరుద్రప్ప

**రాయికోడు, (జనంసాక్షి):** మండల కేంద్రమైన రాయికోడు లోని శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపును దేవాదాయ జిల్లా ఇన్స్పెక్టర్ రంగారావు, చైర్మన్ సతీష్ కులకర్ణి, ఈవో శివ రుద్రప్ప ల ఆధ్వర్యంలో శనివారం లెక్కించారు.ఆరు నెలలకు సంబంధించిన ఈ ఉండి లెక్కింపులో 5,48,915 రూపాయలు లభించినట్లు ఈవో తెలిపారు. తధానంతరం ఏప్రిల్ 6 నుండి 11 వరకు జరగనున్న జాతర మహోత్సవాల కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, దేవాలయ మాజీ చైర్మన్ ఎన్ మానేయ, ఏఎస్ఐ యాదగిరి, ఆర్ఐ శ్రీకాంత్, గ్రామ పుర ప్రముఖులు విట్టల్ రావు కులకర్ణి, డి శంకర్, ఈశ్వరయ్య స్వామి, డాక్టర్ వెంకటేశం, సంగమేశ్వర్ పాటిల్, ఎన్ పండరి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ఇందూరు కృష్ణ, పలువు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అర్చకులు పలువురు దేవాలయ డైరెక్టర్ లు పాల్గొన్నారు.



## ముగిసిన సర్పంచుల శిక్షణ తరగతులు



**చౌటకూర్, (జనంసాక్షి):** ఐదు రోజులుగా నూతన సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోని మహిళా ప్రాంగణంలో నిర్వహించిన శిక్షణకు మండలంలోని 15 మంది సర్పంచులు హాజరయ్యారు. గ్రామ సర్పంచులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేయాలనే ఉద్దేశంతో ఈ శిక్షణను ప్రత్యేకంగా రూపొందించారు. గ్రామ అభివృద్ధి ప్రణాళిక సిద్ధం గ్రామసభల సమర్థవంతమైన నిర్వహణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు నిధుల వినియోగంలో పారదర్శకత గ్రామ ఖాతాల నిర్వహణ సామాజిక ఆడిట్ విధానం పర్యావరణ పరిరక్షణ తాగునీటి సమస్యల పరిష్కారం రహదారి విద్యుత్ సదుపాయాల మెరుగుదల పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ వంటి అనేకంశాలపై అవగాహన ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులు శిక్షణ కల్పించారు. శిక్షణలో భాగంగా సర్పంచులు తమ గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలను వివరించి వాటి పరిష్కారా మార్గాలపై చర్చించారు. శిక్షణ పొందిన సర్పంచులు సుపరిపాలన అందించి గ్రామాలను ఆదర్శంగా నిలపాలని సూచించారు. శిక్షణలో పాల్గొన్న గల వివిధ గ్రామాల సర్పంచులు పార్కల రాంరెడ్డి, చిన్నరోళ్లపాటి అనసూయ రాజశేఖర్, నందింకటి రామచంద్రారెడ్డి, జైపాల్నాయక్, గొల్ల మల్లేశం, గణేష్, ప్రవీణ్, చంటి గీత రాణి రమేష్,లు ఇతర గ్రామాల సర్పంచులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ శిక్షణ ముగింపు అనంతరం సర్పంచులకు సర్టిఫికెట్లను అందజేశారు.

## ఆకునూరు గ్రామంలో తైబజార్ వేలం

### రూ. 54,500కు దక్కించుకున్న అందె నాని బాబు



**చేర్యాల (జనంసాక్షి) :** చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో తైబజార్ వేలంపాట షెటర్లు ఎంపిఓ ఆధ్వర్యంలో శనివారం గ్రామ సర్పంచ్ కొమ్ము రవి,పాలకవర్గం అధ్యక్షతన, గ్రామ కార్యదర్శి కరిమొద్దీన్ సమక్షంలో గ్రామపంచాయతీ తైబజార్ ఆకునూరు గ్రామానికి చెందిన అందె నానిబాబు 54,500 రూపాయలకు కైవసం చేసుకున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోని గత 20 సంవత్సరాల నుండి ఏ సర్పంచి వేయని 7 శెట్టర్లు ప్రస్తుత గ్రామ సర్పంచ్ వేలం పాట వేసిన ఘనత దక్కించుకున్నారు. 7 సెటర్లకు 3,70500 రావడం జరిగింది. సిద్దిపేట జిల్లాలోని మేజర్ గ్రామ పంచాయతీకి వేలం పాట ద్వారా మొత్తం 4,25000 రూపాయలు రావడం జరిగింది. గ్రామ సర్పంచికి ఈ సందర్భంగా ప్రజలు మద్దతు పలికారు. ఈ వేలం పాటలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ నియామకం



**చేర్యాల (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీ చేర్యాల మండల కమిటీ ని నియమించినట్లు ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షులుగా అం బటి అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అందె అశోక్, ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ జహూరద్దీన్, సహాయ కార్యదర్శిగా బండోజు భాస్కర్, గౌరవ సలహాదారులుగా 1969 ఉద్యమకారుడు వల్లప్రగడ ఉపేందర్ రావు, అంబటి నర్సయ్య, పర్వతం చంద్రయ్య, బీరెడ్డి ఇన్నారెడ్డి, ఆడెపు సంతోష్ లను ఎన్నిక చేసినట్లు తెలిపారు. తమ నియామకానికి కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## విష్ణు ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**నర్సాపూర్ (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో శనివారం యూ.కే.జీ. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వారు సాధించిన విజయాలను, నైపుణ్యాలను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు వివిధ కార్యక్రమా లను నిర్వహించి, పాఠశాల వార్షిక నివేదికను నివేదించడం జరిగింది. విద్యార్థులకు నాటికలు, నృత్యాలు ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. మంచి ప్రదర్శన కనబరిచినందుకు అందరూ వారిని అభినందించారు. ముఖ్య అతిథులుగా బి.వి.ఆర్.ఐ.టి కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబె వైపర్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ బాపిరాజు సురేష్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి , వైస్ ప్రిన్సిపల్ విశ్వనాథ్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అతిథుల, ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను బహుమతులను అందజేయడం జరిగింది.

## పశువులు ఉన్న ప్రతి రైతు గాలి కుంటు వ్యాధి టీకా వేయించాలి



**నంగునూర్,(జనంసాక్షి):** ముందు జాగ్రత్తగా చర్యగా పశువులు గల ప్రతి రైతు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాను ఉపయోగించుకోవాలని పశు వైద్యాధికారులు డాక్టర్లు పావని, ప్రశాంత్ రెడ్డిలు రైతులకు సూచించారు. మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామం లో ఉచితం గాలి కుంటు వ్యాది టీకా కార్యక్రమం శనివారం గ్రామ సర్పంచ్ మయోజ్ పద్మ బుచ్చి వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో 157 గేదెలకు, 102 ఆవులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నరేష్ యాదగిరి, గోపాలమిత్ర నర్సింలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన స్వచ్ఛంద రక్తదాన శిబిరం




**అమరచింత ఆత్మకూర్ (జనంసాక్షి):** మండల పరిధి లోని మూలమల్ల గ్రామంలో దేశాయి సరళాదేవి 25వ వర్ధంతి సందర్భంగా కార్యనిర్వాకులు. దేశాయ్ పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ సీనియర్ న్యాయవాదులు దేశాయి ప్రకాష్ రెడ్డి పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యువతి యువకులు స్వచ్ఛందంగా 58 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలోదేశాయి పద్మజా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.పాశం వెంకటేశ్వర్ రెడ్డి. యువకులు నవీన్ చారి అనిల్ రవి అశోక్ కుమార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు




**చౌటకూర్, మార్చి 28 (జనంసాక్షి):** చౌటకూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మ్యాస్ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాఫీగా నిర్వహించబడింది.పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు సమయానికి హాజరై పరీక్ష రాశారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. కేంద్రంలో పర్యవేక్షణ కోసం ఇన్విజిలేటర్లు, సిబ్బంది కట్టుదిట్టంగా విధులు నిర్వహించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయడంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో పోలీసులు బందోబస్తు నిర్వహించి, శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**చౌటకూర్, (జనంసాక్షి):** చౌటకూర్ మండల కేంద్రంలో రహదారి భద్రతపై పుల్కల్ ఏఎస్ఐ వెంకటేశం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. మద్యం తాగి వాహనం నడిపితే కేవలం డ్రైవర్‌కే కాకుండా ఇతరుల ప్రాణాలకూ ముప్పు కలుగుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో ప్రాణ నష్టం తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలి, వేగ నియంత్రణలో ఉండాలి, మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, వాహనదారులు పాల్గొన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియ మాలు పాటించి ప్రమాదాలను నివారించాలని పుల్కల్ ఏఎస్ఐ వెంకటేశం తెలియజేశారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

### గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని)



**కొల్చారం, మార్చి 28, (జనంసాక్షి):** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) అన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రజలు నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రామంలో పలు ప్రగతి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, సిసి రోడ్ల నిర్మాణం వంటి ముఖ్యమైన పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామన్నారు. గతంలో ఎవరు చేయలేని విధంగా అభివృద్ధి పనులు చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఎంతో అవసరమని అందరు కలిసి పని చేస్తే మరింత వేగంగా ప్రగతి సాధించవచ్చని గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) అన్నారు.

# మెడికల్ విద్యార్థులకు ఉత్తమ వేదికగా నిలిచిన 'ప్రాణ -2026'



**కరీంనగర్ (జనంసాక్షి) :** భవిష్యత్ వైద్యుల ప్రతిభను వెలికితీసేందుకు, వైద్య విద్యార్థులకు విజ్ఞానాన్ని విస్తరించేందుకు నిర్వహించిన "ప్రాణా-2026" అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కాన్ఫరెన్స్ శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి. రాజలింగం ఎం (ophthalmology) ఖఎసశ్రీ. ఐవీజు తెలంగాణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య విద్యలో కొత్త దిశ - నైపుణ్యాలు, నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తుందని వైద్య విద్యలో విప్లవాత్మక మార్పులు నైతికతపై దృష్టి అవసరం అని అన్నారు. రాబోయే వైద్యులు కేవలం చికిత్స చేసే డాక్టర్లుగా మాత్రమే కాకుండా, పరిశోధకులు, నాయకులుగా ఎదగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. నైపుణ్యాల ఆధారిత వైద్య సేవలు అందించగల సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ విద్యార్థులు ప్రశ్నించే స్వభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఏ విషయాన్నైనా యథాతథంగా అంగీకరించకుండా, దాని వెనుక కారణాలను తెలుసుకోవడానికి ప్రయత్నించాలన్నారు. చిన్న చిన్న పరిశోధన ప్రాజెక్టులు కూడా భవిష్యత్‌లో గొప్ప ఆవిష్కరణలకు దారితీసే అవకాశముందని తెలిపారు.వైద్య వృత్తిలో టెక్నాలజీ, కమ్యూనికేషన్, పేషెంట్ సెంట్రిక్ దృక్పథం ముఖ్యమని పేర్కొన్నారు. ఒక మంచి వైద్యుడు వ్యాధిని మాత్రమే చికిత్స చేస్తాడని, గొప్ప వైద్యుడు మాత్రం రోగిని సంపూర్ణంగా చూసుకుంటాడని అభిప్రాయపడ్డారు.ఎంబీబీఎస్ విద్యార్థులు వృత్తి నైతికతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిజాయితీ, పారదర్శకత, రోగుల పట్ల గౌరవం వంటి విలువలను తమ జీవితంలో మార్గదర్శక సూత్రాలుగా తీసుకోవాలని సూచించారు.మంచి వైద్యుడిగా మారడం కంటే గొప్ప వైద్యుడిగా ఎదగడం ముఖ్యమని, దానికి అంకితభావం, కష్టపడి పనిచేసే తత్వం అవసరమని తెలిపారు. ప్రతిమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (PIMS) ఆధ్వర్యంలో మార్చి 28 న జరిగిన ఈ సదస్సు విద్యార్థుల్లో విశేష స్పందనను రాబట్టింది. "Explore Expand Excel" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం మొదటి రోజు యువ వైద్యులకు ఒక ఉత్తమ వేదికగా నిలిచింది. వివిధ మెడికల్ విభాగాల్లో నిపుణులు పాల్గొని తాజా వైద్య పరిజ్ఞానం, పరిశోధనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ పేపర్ ప్రెజెంటేషన్లు, పోస్టర్ ప్రదర్శనలు, క్లినికల్ చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. వి. రాజా లింగం హాజరై వైద్య విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావం కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు డా. బోయినిపల్లి హారిణి, డా. బోయినిపల్లి హసిని, ప్రిన్సిపాల్ డా. పి.ఎల్. జాన్ ఇస్రాయెల్ మాట్లాడుతూ, 'ప్రాణా-2026' వంటి సదస్సులు భవిష్యత్ వైద్యులకు దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. మొదటి రోజు జరిగిన ఈ సదస్సు వైద్య విద్యార్థులకు విజ్ఞానం, అనుభవం, నైపుణ్యాలను పెంపొందించే వేదికగా నిలిచింది. కార్యక్రమంలో డా. జాన్ ఇజ్రాయెల్ (ప్రిన్సిపల్), రామచందర్ రావు (సీఏఓ), మెడికల్ సూపరింటెండెంట్ డా. సి. ఎన్. ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డా. కిషన్ రెడ్డి, రిజిస్ట్రార్ కమ్ అడ్మిన్ ప్రసాద్ రావు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు డా. అమిత్ (పిడియాట్రిక్స్ హెచ్ఓడీ), డా. ప్రణయ్, డా. సంధ్యా, సీనియర్ డాక్టర్ జగన్మోహన్ రావు సిబ్బంది, అన్ని వైద్యవిభాగాల హెచ్ఓడిలు, సీనియర్ వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి అభివృద్ధికి నిధుల కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తులు



**సంగారెడ్డి టౌన్ మార్చి 28 (జనం సాక్షి) :** సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి శనివారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాష్ట్ర మంత్రివర్గానికి చెందిన పలు శాఖల మంత్రులకు వరుసగా లేఖలు రాసి కీలక నిధుల మంజూరు చేయాలని మొదటగా, సంగారెడ్డిలో నిర్మాణంలో ఉన్న మినీ హజ్ హౌస్ పూర్తి చేయడానికి అదనంగా రూ.2 కోట్లు మంజూరు చేయాలని మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ గారిని కోరారు. ప్రారంభంలో మంజూరైన నిధులు పూర్తిగా వినియోగించినప్పటికీ, పెరిగిన వ్యయాల కారణంగా ఇంకా నిధులు అవసరమని పేర్కొన్నారు. అలాగే, సదాశివపేట మండలంలో నిర్మాణంలో ఉన్న కొత్త ఎంపీపీ భవన పనులు పూర్తిచేయడానికి అదనంగా రూ.1 కోటి మంజూరు చేయాలని పంచాయతీరాజ్ ‌ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి . అనసూయ సీతక్కకి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మొదటి అంతస్తు స్లాబ్ వరకు మాత్రమే పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఇంకా, సంగారెడ్డి నియోజకవర్గంలో రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి ఎస్ డి ఎఫ్, ఎంఆర్ఆర్ నిధులను తిరిగి మంజూరు చేసి విడుదల చేయాలని కూడా కోరారు. 27 రహదారి ప్రాజెక్టుల్లో కేవలం 6 మాత్రమే పూర్తవగా, మిగిలినవి రద్దయ్యాయని, అలాగే ఎం ఆర్ ఆర్ కింద అనేక పనులు పెండింగ్ బిల్లుల కారణంగా నిలిచిపోయాయని వివరించారు.

ఈ నేపథ్యంలో, పెండింగ్ బిల్లులు క్లియర్ చేసి రద్దయిన పనులను తిరిగి మంజూరు చేస్తే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మూడు ప్రధాన అంశాలపై నిధులు మంజూరైతే సంగారెడ్డి నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు, పరిపాలన సేవలు మరియు సామాజిక సదుపాయాలు మరింత మెరుగుపడనున్నాయి.

# మానవత్వం చాటుకున్న పశువైద్యాధికారి



**నిజాంపేట, మార్చి 28 (జనంసాక్షి) :** ప్రాణప్రాయస్థితిలో ఉన్న పంది పిల్లకు చికిత్స నిర్వహించి ఓ పశువైద్యాధికారి మానవత్వాన్ని చాటుకున్నారు. నిజాంపేట మండలంలో కుక్కలు ఓ పంది పిల్లను తరుముకుంటూ కరిచాయి. అది గమనించిన పశు వైద్యాధికారి మణికుమార్ కుక్కలను తరిమి.. పంది పిల్లకు చికిత్స నిర్వహించారు. కుక్క కాటు వల్ల తీవ్ర గాయాలు పాలైన పందిపిల్ల వెన్నుపై సుమారు 8 -12 పళ్ళ గుర్తులు, వెనుక కాలు ఎముక విరిగినట్లు తెలిపారు. నొప్పిని తగ్గించేందుకు తగిన ఔషధాలను అందించడం జరిగిందన్నారు. చికిత్స వల్ల పంది పిల్ల ప్రాణప్రయస్థితి నుండి బయటపడిందన్నారు.

# విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలి : పిఓడబ్ల్యూ



**నారాయణపేట మార్చి 28(జనం సాక్షి):** విద్యార్థిని పట్ల అసభ్యకరం గా ప్రవర్తించిన ఉపాధ్యాయు లను కఠినంగా శిక్షించాలని పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నారాయ ణపేట జిల్లా కొడంగల్ నియో జకవర్గం మద్దూరు మండలం లోని మోమినాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యం గా,అవమానకరంగా అమా నుషంగా ప్రవర్తించిన పాఠ శాల ఉపాధ్యాయులైన స్వామి అట్లాగే ఆ అదే స్కూల్లో చదువుతున్న మరో మైనర్ విద్యార్థికి వీడియోను పంపించిన గురునాథ్ రెడ్డి టీచర్ ను కూడా సస్పెండ్ చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరారు. ప్రధా నోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలి యకుండా కంప్యూటర్ రూంలో సీసీ కెమెరా బిగించి విద్యార్థిని వ్యక్తిగత గోప్యత కు గౌరవానికి భంగం కలిగిం చేలా కనీసం విద్యార్థిని ముఖాన్ని బ్లర్ చేయకుండా సోషల్ మీడియాలో వైరల్ చేసిన సంబంధిత పాఠశాల ఉపాధ్యాయుడు గుర్నాథ్ రెడ్డి, విద్యార్థిని పట్ల అసభ్యం గా ప్రవర్తించిన స్వామిని శాశ్వతంగా విధులు నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. పుట్టినప్పటి నుండి ఎన్నో సామాజిక అవరోధా లను వివక్షతను ఎదుర్కొని ఇప్పుడిప్పుడే బాలికలు చదువుకుంటుంటే మిగతా తల్లిదండ్రుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా పాఠశాల లో పని ప్రదేశాలలో బాలిక లు, మహిళలు ముఖ్యంగా దళితుల పట్ల నిరంతరంగా దాడులుకొనసాగుతున్నాయని అన్నారు.అందుకు ఉదా హరణగా కృష్ణా మండలంలో మాజీ ఎంపీపీ పై అగ్రవర్ణాల దాడి అమ్మిరెడ్డిపల్లిలో దళిత సర్పంచ్ రాములోరి కళ్యాణా నికి అనుమతించకపోవడం నిదర్శనంగాఉన్నాయన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చట్టబద్ధ జీవ నాన్ని కొనసాగించాల్సిన విద్యావంతులు ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడడం విచారకరమైనదని అన్నారు. నిందితుల పట్ల తక్షణ చర్య లు తీసుకోకపోతే ఉద్యమాల ను లేవనెత్తుతామని హెచ్చ రించారు.

# సెన్సెస్ ఫీల్డ్ ట్రేనర్స్ కు జిల్లా స్థాయిలో శిక్షణ



**మెదక్, మార్చి 28 ( జనం సాక్షి ):** జనగణన - 2027 ఫేస్ - 1 గృహాల జాబితా, గృహ గణన నిర్వహణలో భాగంగా , సెన్సెస్ ఫీల్డ్ ట్రేనర్స్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం, ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిజిల్లా అదనపు కలెక్టర్ లి హాజరై, వారికి జనగణనపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా అదనపు కలెక్టర్‌లి మాట్లాడుతూ.. జనగణన నాణ్యత క్షేత్రస్థాయి కార్యకర్తలపైనే ఆధారపడి ఉంటుందని వారికి సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలని ఆమె ఫీల్డ్ టీమ్‌లను కోరారు. క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చే బాధ్యత వారిపైనే ఉంటుంది కాబట్టి, శిక్షణా మాడ్యూల్‌ను సమర్థవంతంగా అర్థం చేసుకోవాలని జనాభా గణన ప్రక్రియ సమయంలో వారు సజావైన సమన్వయాన్ని కూడా పాటించాల్సి ఉంటుందన్నారు.

# బాటసారుల దాహార్తి తీర్చేం దుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

## శక్తిపీఠం వ్యవస్థాపకులు శాంతానంద్ పురోహిత్



**నారాయణపేట మార్చి 28(జనం సాక్షి):** బాటసారుల దాహార్తి తీర్చేం దుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని నారాయణపేట శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతనంద్ పురోహిత్ అన్నారు.శనివారం నారా యణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జై భవాని ఫ్రూట్ మర్చంట్ ఆధ్వర్యంలో ప్రతి సంవ త్సరం మాదిరిగానే ఈ ఏడా ది చలివేంద్రం ఏర్పాటు చేయగా స్వామి శాంతా నంద్, కౌన్సిలర్లు సత్యమ్మ, మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వేసవిలో శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉండేందుకు ఎక్కువగా నీరు తీసుకోవాలన్నారు. వయ వృద్ధిలో చిన్న పిల్లల పట్ల వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకొని ఎండ నుంచి రక్షణ పొందాలన్నారు. ఎలక్ట్రికల్ ఏఈ మహేష్, టిఆర్ఎస్ నాయకులు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.